RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006 9494220260

సంపుటి - 01 సంచిక - 347 పేజీలు - 04 వెల - 05/- గురువారం 29 ఆగష్టు 2024

# రివర్స్ టెండర్ రద్దు..

- పాతపద్ధతితలోనే టెండర్ల విధానం
- ఆబ్కారీ శాఖ పునర్ వ్యవస్థీకరణకు గ్రీన్ సిగ్నల్
- జగన్ ఫోటోలున్న పాస్ పుస్తకాలు రద్దు
- మున్సిపల్ శాఖలో 269 సూపర్ న్యూమరీ పోస్టుల భర్తీ
- 2,771 కొత్త రేషన్ షాపుల ఏర్పాటుకు ఆమోదం



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 28: ఆంధ్రప్రదేశ్ పాలనలో తన మార్క్ తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. ఈ క్రమంలో కేబినెట్ భేటీలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది మంత్రివర్గం. డిజిటలైజేషన్ దిశగా అడుగులు వేస్తోంది ఏపీ ప్రభుత్వం. ఈ క్రమంలో మొదటి సారి పేపర్‌లెస్ ఈ-క్యాబినెట్ సమావేశం నిర్వహించింది. అజెండా మొదలు.. నోట్స్ వరకు అన్ని ఆన్‌లైన్‌లోనే మంత్రులకు అందజేశారు. కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు మంత్రివర్గ సమావేశ మందిరంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తొలి ఈ-కేబినెట్ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. 2014-2019 మధ్య కాలంలో నిర్వహించిన కాగిత రహిత (పేపర్‌లెస్) కేబినెట్ తరహా మరొక అధునాతన అప్లికేషన్ వినియోగించి నేడు మొదటి ఈ %-% కేబినెట్ సమావేశాన్ని నిర్వహించింది రాష్ట్ర ప్రభుత్వం. ఢిల్లీలోని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన బహుళ ఫీచర్లతో కూడిన సమగ్ర అప్లికేషన్ ఆధారంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం నేడు ఈ- కేబినెట్ నిర్వహించింది. ఈ-కేబినెట్ విధానంలో మంత్రివర్గ ఎజెండా, కేబినెట్ నోట్స్ ఇలా అన్నీ ఆన్ లైన్ లోనే అందుబాటులో ఉంటాయి. పేపర్‌లెస్ కాన్సెప్ట్‌తో ఈ-కేబినెట్ నిర్వహణ అంటే కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. వాస్తవికతకు అద్దం పడుతుంది. తద్వారా పర్యవేక్షణ సామర్థ్యం పెరుగడంతో పాటు పర్యావరణానికి అనుకూలమైన విధానం.

మిగతా 2లో

## పెన్షన్ దారులకు గుడ్ న్యూస్..

### ఆగస్టు 31న పెన్షన్ల పంపిణీ.



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 28 : ఆంధ్రప్రదేశ్‌లో సామాజిన పింఛనుదారులకు ఊహించని శుభవార్త వచ్చింది. ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. సెప్టెంబర్ నెల సామాజిక పెన్షన్లను ఆగస్టు 31నే (శనివారం) అందించనున్నట్టు పేర్కొంది. సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు అందజేయాలని సర్కారు నిర్ణయించింది. ఆదివారం నాడు ఉద్యోగులకు సెలవు దినం కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఏ కారణంగానైనా ఆగస్టు 31న పింఛన్ అందుకోలేనివారికి సెప్టెంబర్ 2వ తేదీన (సోమవారం) అందరికీ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయనుంది. కాగా ప్రతి నెలా 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కూటమి ప్రభుత్వం విజయవంతంగా పంపిణీ చేస్తోంది. పెన్షన్ల పంపిణీలో ప్రతి నెలా రికార్డులు తిరగ రాస్తున్న విషయం తెలిసిందే.



## పార్టీ మార్పుపై మండిపడ్డ విజయ సాయి రెడ్డి.!

ఆంధ్ర ప్రగతి గుంటూరు ఆగస్టు 28: వైఎస్సార్‌సీపీకి కీలక నేతల వలసలు ఉండబోతున్నాయంటూ ఈ ఉదయం నుంచి టీడీపీ అనుకూల మీడియా తెగ హోరెత్తిస్తోంది. ఈ క్రమంలో ఐ-టీడీపీ, దాని అనుబంధ సోషల్ మీడియా విభాగాలు సైతం ఆ ప్రచారానికి కొన్ని పేర్లను జోడించి పోస్టులు వైరల్ చేస్తున్నాయి. అయితే..

ఆ దుష్ప్రచారం తీవ్రంగా స్పందించారు వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి. వైఎస్సార్‌సీపీలో విధేయుడిగా.. నిబద్ధత కలిగిన పార్టీ కార్యకర్తగా అంకితభావంతోనే పని చేస్తానని అన్నారాయన. వైఎస్ జగన్ నాయకత్వంలోనే తాను పని చేస్తానని స్పష్టం చేశారు. తాను ఎప్పటికీ వైస్సార్‌సీపీలోనే ఉంటానని.. మరో పార్టీలో చేరబోతున్నారంటూ ఒక వర్గం మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు ఎక్స్ ఖాతాలో సందేశం ఉంచారు.

## వైసిపికి మరో భారీ షాక్

టిడిపిలో చేరనున్న మోపిదేవి

రాజ్యసభకు రాజీనామాకు సైతం సిద్ధం

చంద్రబాబుతో ఇప్పటికే మంతనాలు మోపిదేవి

బాటలోనే మరో రాజ్యసభ ఎంపి



4లో

## చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తప్పవు.!

-కూటమి ప్రభుత్వంలో అందరికీ మాట్లాడే స్వేచ్ఛ లభించింది.

-వినాయక పందిళ్లకు సింగిల్ విండో ద్వారా అనుమతులు.

-మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఉత్తర వీధి ముఖద్వారాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్.

2లో



## గత ప్రభుత్వం కరెంట్ చార్జీ ల రూపం లో ప్రజల రక్తం పీల్చారు.

-టీడీపీ హయాంలో కరెంట్ చార్జీలు పెరగవు.


-విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి కీలక ప్రకటన.



4లో

## షర్మిల అడుగులు

## తెలుగు దేశం వైపు..?



2లో

## వైసీపీకి షాక్.. ఎమ్మెల్సీ పోతుల సునీత రాజీనామా.!



4లో

# రివర్స్ టెండర్ విధానం రద్దు..

**ఈ-కేబినెట్ వల్ల ఉపయోగాలు:**

కేబినెట్ నిర్ణయాల అమలు తీరును మంత్రులు సమర్థంగా పర్యవేక్షించే వీలు కలుగుతుంది. ఎక్కడైనా, ఎప్పుడైనా సంబంధిత సమాచారం ఆన్‌లైన్‌లో యాక్సెస్ చేసేందుకు అనుకూలంగా ఉంటుంది. సమాచారం గోప్యంగా ఉంచేందుకు వీలుంటుంది. కేబినెట్ నిర్ణయాల అమలు స్థితిని ఎప్పటికప్పుడు సమర్థవంతంగా పర్యవేక్షించడం, అంచనా వేసేందుకు అనుకూలంగా ఉంటుంది. సమగ్ర డేటా విశ్లేషణ, రిపోర్టింగ్ సామర్థ్యం, అనధికార యాక్సెస్ ను నిరోధించి సమాచారాన్ని భద్రపరిచేందుకు అవకాశం ఉంది. అవసరమైతే వర్చువల్ కేబినెట్ సమావేశాన్ని ఈ %-% ఆఫీస్ తో అనుసంధానం చేయడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించడం వంటి అదనపు లక్షణాలను కలిగి ఉంది.

రాష్ట్రంలో జనావాస ప్రాంతాల్లో 14,000 సీసీ కెమెరాలు ఉన్నాయని, అలాగే ప్రైవేట్ యాజమాన్యంలో, ప్రైవేట్ స్థలాలు మరియు భవనాల దగ్గరున్న సీసీ టీవీలు అనుసంధానం చేయడం ద్వారా శాంతి భద్రతల పర్యవేక్షణకు ఉపకరిస్తుంది. కనుక దీనిపై ఒక ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని కేబినెట్ కు ముఖ్యమంత్రి సూచించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ కు సాంకేతికతను జోడిస్తూ ఇన్సిడెంట్ మానిటరింగ్ సిస్టమ్, అలర్ట్ మేనేజ్ మెంట్ సిస్టమ్ ద్వారా రాష్ట్రంలో జరిగే సంఘటనలు ఎప్పటికప్పుడు ప్రత్యక్ష పర్యవేక్షణ చేసి తగు చర్యలు చేపట్టేందుకు వీలుంటుందని అన్నారు. డ్రోన్ల వినియోగం ద్వారా కూడా రోడ్లపై గుంతలు గుర్తించడం, దోమల నియంత్రణ, అంటువ్యాధులు అరికట్టడం, తక్కువ ఖర్చుతో వ్యవసాయంలో మందుల పిచికారీ చేసేందుకు దోహదపడుతుందన్నారు.

### కేబినెట్ అజెండా లోని 12 అంశాలు ఇవే:

**-1. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్ మెంట్:**

07-03-2024న %G.O. MS.No%.41 ప్రకారం జారీ చేసిన ఉత్తర్వులను దృష్టిలో ఉంచుకుని మెరిట్ జాబితాలో మిగిలిపోయిన ఆసక్తి గల, అర్హులైన బికాం. అభ్యర్థులను గ్రేడ్-2 కేటగిరిలో వార్డ్ వెల్ఫేర్ %డ% డెవలప్ మెంట్ సెక్రటరీలుగా నియమించేందుకు 269 సూపర్ న్యూమరీ పోస్టులను మంజూరు చేయాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. స్టేట్‌మెంట్‌లో ఇచ్చిన వివరాల ప్రకారం జిల్లా వారీగా, రాష్ట్ర ఖజానాపై అదనపు ఆర్థిక భారం పడకుండా ఈ సిబ్బందిని చేర్చుకునే వరకు, కోర్టు ధిక్కార పరిధిలోకి రాకుండా, ఆర్థిక శాఖ అంగీకారం మేరకు సాంఘిక సంక్షేమ శాఖలోని సంక్షేమ, విద్యా సహాయకుల పోస్టులను ఖాళీగా ఉంచాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

**-2. సాగునీటి రైతు సంఘాల ఎన్నికలకు ఆమోదం:**

ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ మేనేజ్ మెంట్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టమ్ యాక్ట్ %-% 2018 సెక్షన్ 4 ప్రకారం సాగునీటి రైతు సంఘాల ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మేజర్ ప్రాజెక్టుల్లో భాగంగా తోట వెంకటాచలం పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టమ్ పరిధిలో సాగయ్యే 89,449 ఎకరాలు, మీడియం ప్రాజెక్టుల క్రింద మడ్డువలసలో సాగు అయ్యే 24,877 ఎకరాలు, సూరంపాలెం మీడియం ప్రాజెక్టు క్రింద 11,931 ఎకరాలు మొత్తంగా 1,26,257 ఎకరాల ఆయకట్టు పరిధిని స్థిరీకరించడం, సంబంధిత ప్రాంత ఓటర్ లిస్ట్ జాబితాను నవీకరించి 90 రోజుల్లోగా సాగునీటి రైతు సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ మేనేజ్ మెంట్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టమ్స్ అండ్ ఫార్మేషన్ ఆఫ్ వాటర్ యూజర్స్ అసోసియేషన్ నిబంధనలు %-% 2003 (జీవో ఎం.ఎస్ నంబర్ 20, %×డజాూణ%, తేది: 20.02.2003) లోని రూల్ 12 (5) ను తొలగించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం.

**-3. రివర్స్ టెండర్ విధానం రద్దు:**

రివర్స్ టెండర్ విధానం రద్దు చేసిన కేబినెట్. పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదించింది. 2019లో లోపభూయిష్టంగా గత ప్రభుత్వం తీసుకువచ్చిన రివర్స్ టెండర్ విధానానికి స్వస్తి పలుకుతూ రద్దు చేయాలన్న ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నూతన టెండరింగ్ విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి కేబినెట్ కు సూచించారు.

%+.నా.మీూ% నంబర్ 67, వాటర్ రిసోర్స్ (రిఫార్మ్స్) తేదీ: 16.08.2019 ప్రకారం రివర్స్ టెండరింగ్ ప్రక్రియకు సంబంధించి జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయడంతోపాటు, అన్ని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లలోని పనులను పిలువడం, ఖరారు చేయడం, అప్పగించడం వంటి వాటిలో రివర్స్ టెండరింగ్‌కు బదులుగా సాంప్రదాయ టెండర్ ప్రక్రియను అమలు చేయడానికి చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

**-4. పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణ:**

పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణకు కేబినెట్ ఆమోదం. ప్రస్తుత పనులు చేపడుతోన్న కాంట్రాక్టు సంస్థతోనే పనులు కొనసాగించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపింది. ప్రస్తుతం ఉన్న ఏజెన్సీలు తమ అగ్రిమెంట్ల రేట్లు, ఒప్పందాల ప్రకారం పనులు కొనసాగిస్తూ 6000 క్యూసెక్కుల సామర్థ్యమున్న పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను పూర్తి చేసేందుకు తయారుచేసిన సమగ్ర ప్రణాళికకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఎడమ కాలువ పనులకు సంబంధించిన ప్రీ-క్లోజ్డ్ ప్యాకేజీలలో మిగిలిన బ్యాలెన్స్ పనుల నుండి అవసరమైన / క్లిష్టమైన పనులను రూ. 1226.68 కోట్ల అంచనా వ్యయంతో %వాశీ=% 2024-25 లో ఎల్ఎస్ విధానంలో టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వర్షాలు బాగా కురుస్తున్నందున ప్రస్తుత సీజన్ లో అన్ని రిజర్వాయర్లు, చెరువులు నిండే విధంగా ప్రణాళికాబద్దమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖకు ముఖ్యమంత్రి నిర్దేశించారు.

అలాగే, విశాఖపట్నం ప్రజలకు తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీరు అందించేందుకు అవకాశం కలుగుతుంది. విశాఖపట్టణానికి మొదట లిఫ్ట్ విధానంలో నీరు అందిస్తాం.. పోలవరం పూర్తైన తర్వాత గ్రావిటీ ద్వారా పూర్తిస్థాయిలో నీరు అందిస్తాం. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యమైపోయాయి. తుంగభద్ర గేటు కొట్టుకుపోయింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమయస్ఫూర్తితో కర్ణాటక ప్రభుత్వం సమన్వయంతో 3 రోజుల్లోనే సమస్యను పరిష్కరించాం. ఇందుకుగాను సీఎం చొరవకు కేబినెట్ ప్రత్యేక అభినందనలు తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టులను సమగ్రంగా పరిశీలించి అవసరమైన మేరకు మరమ్మత్తులు చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయించింది.

**-5. 73 ఏళ్ళ జీవిత ఖైదు విడుదల ప్రతిపాదన:**

తేదీ 16.08.2021న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వుల మేరకు %+.నా.వీం.చీశీ%.91, హెూం (పెరోల్స్ %డ% హెచ్ఆర్‌సి) డిపార్ట్‌మెంట్ ఉత్తర్వుల ప్రకారం అనంతపురంలోని వ్యవసాయ కాలనీలోని జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్న ఖైదీ నెం.4461, 73 ఏళ్ళ కొండూరు రామ చంద్రారెడ్డి ముందస్తు విడుదలకు ప్రత్యేక రిమిషన్ మంజూరు కోసం చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. తద్వారా బాహ్య ప్రపంచానికి, జైల్లో గడిపిన రోజులకు మధ్య అంతరం తెలుసుకుని సమాజంలో కలిసి పోయే తత్వం పెరుగుతుందన్న భావనను మంత్రివర్గం అభిప్రాయపడింది.

**-6. ఎక్సైజ్ శాఖ పునర్వ్యవస్థీకరణ:**

ఎక్సైజ్ శాఖ పునర్వ్యవస్థీకరణకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో రద్దు చేస్తూ తీర్మానించింది. 2019 కి ముందు ఎగ్జిక్యూటివ్, ఎన్ ఫోర్స్ మెంట్, డిస్టిలరీ వింగ్ లు ఒకే లైన్ ఆఫ్ కంట్రోల్ లో ఉంటూ సమర్థవంతంగా పనిచేసేవి. 2020 మే లో స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో ఏర్పాటుతో ఎక్సైజ్ సిబ్బందికి, సెబ్ కి మధ్య సమన్వయలోపం ఏర్పడింది. దీంతో అక్రమ మద్యం నియంత్రణ, నాన్-డ్యూటీ పెయిడ్ మద్యం మొదలైన నేరాల నియంత్రణపై పట్టు కోల్పోవడంతో 2019 %-% 24 మధ్య కాలంలో ఎన్డీపీఎల్ నేరాల సంఖ్య 66 శాతానికి పెరిగింది. కేరళ, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో పర్యటించిన అధ్యయన బృందం ఆయా రాష్ట్రాల్లో ఒకే లైఫ్ లైన్ తో పనిచేస్తున్న ఎక్సైజ్ శాఖ తీరును పరిశీలించి బాగుందని తెలిపింది. ఈ నేపథ్యంలో సెబ్ లోని సిబ్బందిని ఎక్సైజ్ శాఖలో ఉంచాలని ప్రతిపాదన చేసింది. గత ప్రభుత్వం సెబ్‌ను ఆదాయం పెంచుకునేందుకు వినియోగించలేదని కేబినెట్ అభిప్రాయపడింది.

గత ఎక్సైజ్ విధానం వల్ల రాష్ట్రానికి రూ.18,860 కోట్లు నష్టం వాటిల్లిందని, సరియైన నియంత్రణ లేని కారణంగా రాష్ట్రానికి తీవ్రనష్టం వాటిల్లినట్లు కేబినెట్ పేర్కొంది. అలాగే ప్రజల ఆరోగ్యాలు కూడా దెబ్బతిన్నాయని మంత్రివర్గం అభిప్రాయపడింది. ఈ ఈ నేపథ్యంలో నూతన ఎక్సైజ్ పాలసీ తీసుకురావాలని మంత్రివర్గానికి సీఎం సూచించారు.

**-7. పట్టాదారు పాసుపుస్తకాలపై మార్పులు చేర్పులు:**

పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ పేరు, బొమ్మలు, రాజకీయ పార్టీల లోగో తొలగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 21.86 లక్షల పట్టాదారు పాసుపుస్తకాలపై కొత్తగా రాజముద్ర ముద్రించి ఇవ్వడానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. 77 లక్షల సర్వే రాళ్ళపై మాజీ సీఎం జగన్ బొమ్మ తొలగించి వాటిని వినియోగించుకునేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 22 ఏ, ఫ్రీ హోల్డ్ భూములు వివాదాలపై రెవెన్యూ సదస్సుల నిర్వహణకు మంత్రిమండలి ఆమోదించింది. వివాదాలలో ఉన్న భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేతకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, ప్రస్తుతం ఫైళ్ల దగ్ధం ఘటనలను కూడా దృష్టిలో ఉంచుకొని 29 లక్షల ఫ్రీ హోల్డ్ ల్యాండ్స్ పై విచారణ చేపట్టాం. వీటిలో 16.66 లక్షల ఎకరాలు అన్యాక్రాంతం అయినట్లు విచారణలో తేలింది. అలాగే ఫ్రీహోల్డ్ లో ఉన్న 25,230 ఎకరాలు రిజిస్ట్రేషన్ జరిగినట్లు రెవెన్యూ శాఖ గుర్తించింది. ఈ నేపథ్యంలో అన్యాక్రాంతమైన భూములపై గ్రామ సభల్లో చర్చించి, అవి ఎలా అన్యాక్రాంతమయ్యాయో తెలుసుకునేందుకు ఫోరెన్సిక్ ఆడిట్ కూడా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. భవిష్యత్ లో భూముల రికార్డులు తారుమారు కాకుండా మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సీఎం కేబినెట్ కు సూచించారు.

**-8. కొత్తగా రేషన్ దుకాణాల ఏర్పాటు:**

కొత్తగా 2,774 రేషన్ దుకాణాల ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ షాపుల్లో ఈ -పోస్ మిషన్ ల కొనుగోలుకు సంబంధించి రూ. 11.51 నిధుల విడుదల చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

**-9.సాధారణ పరిపాలన శాఖ (రాటిఫికేషన్):**

వివిధ శాఖల్లో మంత్రుల పేషీల్లో పని చేసే వ్యక్తిగత సిబ్బంది పీఏల జీతం 18,000 నుండి 36,000 కు, పీఎస్ ల జీతం 50,000లకు పెంచాలని చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

**-10. సాధారణ పరిపాలన శాఖ (ఉద్యోగాల సృష్టి):**

ప్రతి మంత్రికి నలుగురు చొప్పున (ఒక పీఆర్వో, ఒక విజన్ మెయింటెనెన్స్ అధికారి, సోషల్ మీడియా మేనేజర్స్ ఇద్దరు) మొత్తం 96 పోస్టులను మంజూరు చేయాలన్న ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. 3 వారాల్లో సంబంధిత నియామకాలను భర్తీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**-11. ఇండస్ట్రీ అండ్ కామర్స్:**

కృష్ణపట్నం ఇండస్ట్రియల్ సిటీ డెవలప్ మెంట్ లిమిటెడ్ పేరును ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ గా, ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్ లకు కూడా పేర్లు మార్చాలని నిర్ణయించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

**-12. ఇసుక పాలసీ:**

ఇసుక పాలసీని పునరుద్ధరించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సులభతర, సమర్థవంతమైన విధానానికి చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించింది. డిజిటల్ విధానం ద్వారా ఇసుక బుకింగ్, ఇసుక లభ్యతను మెరుగుపరచడం, వినియోగదారులకు రవాణాను సులభతరం చేయడం, కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం వంటి ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇసుకకు ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు.

**-13. వికసిత్ ఆంధ్ర ఏ 2047:**

విజన్ డాక్యుమెంట్ రూపకల్పన లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులను చేయాలని, వారి సలహాలు, సూచనలు ప్రతిబింబించే విధంగా, ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా విజన్ డాక్యుమెంట్ కు రూపకల్పన చేయాలని కేబినెట్ కు ముఖ్యమంత్రి సూచించారు. దీని కోసం గ్రామ సభలు నిర్వహించి ప్రజల ఆకాంక్షలు, అవసరాలు, ఆలోచనలు తెలుసుకోవాలని ముఖ్యమంత్రి కేబినెట్ ను ఆదేశించినట్లు మంత్రి పార్థసారథి వెల్లడించారు.

# చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తప్పవు.!

**-మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఉత్తర వీధి ముఖద్వారాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్.**

ఆంధ్ర ప్రగతి మంగళగిరి ఆగస్ట్ 28:

చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన అధికారులపై చర్యలు తప్పవని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరిలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఉత్తర వీధి ముఖద్వారాన్ని మంత్రి ప్రారంభించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య రిబ్బన్ కట్ చేశారు. తుల్లిమిల్లి రామకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వామివారి ప్రసాదాన్ని భక్తులకు స్వయంగా వడ్డించారు. అనంతరం స్థానికులతో ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లుగా వైకాపా నేతలు వ్యవహరిస్తున్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టిన వారంతా రెడ్ బుక్ లో ఉన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అందరికీ మాట్లాడే స్వేచ్ఛ లభించింది. మీడియాకు, ప్రజాప్రతినిధులకు, పులివెందుల ఎమ్మెల్యేకు కూడా స్వేచ్ఛ వచ్చింది. ఇసుక విధానాన్ని ఇంకా మెరుగుపర్చాల్సి అవసరం ఉంది. ముఖ్యమంత్రి కూడా ఈ అంశంపై సమీక్షించడం జరిగింది. ఆరోగ్యశ్రీ రద్దుచేస్తారంటూ వైకాపా దుష్ప్రచారం చేస్తోంది. రద్దు చేస్తే జీవో చూపించాలి. ఆరోగ్యశ్రీతో పాటు కేంద్రం చేపడుతున్న వైద్య కార్యక్రమాలతో అనుసంధానం చేసి మరింత బలోపేతం చేయటమే మా లక్ష్యం. గత ప్రభుత్వంలో అవలంబించిన విధానాలను సమీక్షించి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం. ఇంగ్లీషు మీడియం రద్దు చేస్తామని ఎక్కడా చెప్పలేదు. మాతృభాషను విస్మరించకూడదనేది మా సంకల్పం. దశలవారీగా ప్రక్షాళన చేస్తాం. వినాయక విగ్రహాల ఏర్పాటుకు గతంలో ఆరుగురు, ఏడుగురి వద్దకు వెళ్లి అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితి. వినాయక పందిళ్లకు అనుమతుల కోసం 2014-19 మధ్య అవలంబించిన సింగిల్ విండో విధానాన్ని పునరుద్ధరిస్తాం.మంగళగిరిలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్ల విస్తరణపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుంది. శాంతిభద్రతల పరిరక్షణ కోసం విజిబుల్, ఇన్ విజిబుల్ పోలిసింగ్ వ్యవస్థను పటిష్టం చేస్తాం. ఎయిమ్స్ అభివృద్ధి కోసం రోజువారీ అవసరాలకు తగ్గట్లుగా నీటి సరఫరా చేస్తాం. హైడ్రా అంశం తెలంగాణకు సంబంధించినది. మంగళగిరిలో దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చాం. ఆ హామీకి కట్టుబడి ఉన్నాం. రాజధాని అమరావతిలో ఎక్కడన్నా ఆక్రమణలు జరిగితే అధికారులు పరిశీలించి చర్యలు తీసుకుంటారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇస్తాం.

ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కూటమి నేతలతో పాటు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## షర్మిల అడుగులు
# తెలుగు దేశం వైపు..?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 28:

కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాజకీయ భవిష్యత్ డోలాయమానంలో పడిందా? నెమ్మది నెమ్మదిగా కాంగ్రెస్ పార్టీ ఆమెను పక్కన పెట్టేయాలని భావిస్తోందా? లేదా షర్మిల అలా భయపడుతున్నారా? తన కంటే తన అన్న జగన్ ను పార్టీలోకి తీసుకుంటేనే బెటర్ అని కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇస్తోందని షర్మిల భావిస్తున్నారా?

అంటే ఇటీవలి కాలంలో ఆమె చేస్తున్న ప్రకటనలు, మీడియా సమావేశాల్లో మాట్లాడుతున్న మాటలు వింటే ఔననే అనిపిస్తున్నదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

జగన్ ఇటీవలి కాలంలో కాంగ్రెస్ కు దగ్గర అవ్వడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. బెంగళూరు వేదికగా జగన్ తరచూ కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో భేటీ అవుతున్నారనీ, ఆ భేటీల్లో కాంగ్రెస్ కు బేషరతు మద్దతు ప్రతిపాదన తీసుకు వచ్చారని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఆ ప్రచారానికి బలం చేకూర్చే విధంగానే జగన్ చర్యలు, ప్రకటనలు కూడా ఉంటున్నాయి.

రాజ్యసభలో బీజేపీకి వ్యతిరేక స్టాండ్ తీసుకోవడం నుంచి ఆయన వరుసగా వేస్తున్న అడుగులు కాంగ్రెస్ తో ఒప్పందం లేదా పొత్తు స్థాయిని దాటి విలీనం దాకా వెళ్లాయని కూడా వైసీపీ శ్రేణుల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

ఈ నేపథ్యంలోనే షర్మిల తన దారి తాను చూసుకోకతప్పదని గ్రహించారని అంటున్నారు. అందుకే ఆమె విమర్శల దాడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి సర్కార్ పై కాకుండా కనీసం విపక్ష హెూదా కూడా లేని తన అన్న పార్టీ వైసీపీ మీదనే ఎక్కువగా ఉంటోందని అంటున్నారు. దీంతో ఆమె చేస్తున్న రాజకీయం రాష్ట్రంలో కాంగ్రెస్ కు కాకుండా తెలుగుదేశం కు ప్రయోజనం కలిగేలా ఉంటున్నది. ఈ విషయాన్ని కాంగ్రెస్ వర్గాలు రహస్యంగా కాదు బాహాటంగానే చెబుతున్నాయి. ఇటీవల అచ్చుతాపురం ప్రమాదం విషయంలో షర్మిల విమర్శలన్నీ వైసీపీ టార్గెట్ గానే ఉండటాన్ని కాంగ్రెస్ వర్గాలు ఉటంకిస్తున్నాయి. అచ్చుతాపురం ప్రమాదానికి కారణం వైసీపీ సర్కార్ నిర్వాకమేనని ఆమె కుండబద్దలు కొట్టడమే కాకుండా, తెలుగుదేశం కూటమి సర్కార్ ను వెనకేసుకు వచ్చేలా మాట్లాడారని అంటున్నాయి.



అచ్యుతాపురం ప్రమాదం విషయంలో అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష వైసీపీ పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయి. తమ ప్రభుత్వం వచ్చి రెండు నెలలే అయింది,గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకమే ఈ ప్రమాదానికి కారణమని తెలుగుదేశం ఆరోపిస్తుంటే, వైసీపీ తమ ప్రభుత్వ హయాంలో ఎల్జీ పాలిమర్స్ లో జరిగిన ప్రమాదాన్ని ఎలా హ్యాండిల్ చేశామో గుర్తు తెచ్చుకోండి అంటూ తెలుగుదేశం తక్షణ స్పందన విషయంలో ఘోరంగా విఫలమైందని విమర్శలు గుప్పిస్తున్నది. ఈ మధ్యలో షర్మిల తన నోటికి పని చెప్పారు. అచ్చుతాపురం ప్రమాదం జరగడానికి గత వైసీపీ సర్కార్ నిర్వాకమే కారణమని కుండబద్దలు కొట్టేశారు. భద్రతా ప్రమాణాలు సరిగా లేవంటూ గత డిసెంబర్ లోనే ప్రభుత్వానికి నివేదిక అందినా జగన్ సర్కార్ పట్టించుకోలేదని ఆరోపించారు.

ఆమె మాటలు నిస్సందేహంగా తెలుగుదేం కూటమి సర్కార్ కు మద్దతుగా అనుకూలంగా ఉన్నాయి. షర్మిల తీసుకున్న ఈ స్టాండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం కావడానికి ఏ మేరకు దోహదపడుతుందో తెలియదు కానీ, తెలుగుదేశం కూటమి ప్రభుత్వానికి మాత్రం గట్టి రక్షణ కవచంగా ఉపయోగపడుతుంది. ఇక్కడే షర్మిల అడుగులు కాంగ్రెస్ కు ఎడంగా, తెలుగుదేశం వైపుగా పడుతున్నాయా అన్న సందేహాలు రాజకీయవర్గాలలో వ్యక్తం అవుతున్నాయి.

## 60 మంది ట్రాఫిక్ కానిస్టేబుల్ లకు టోపీలను పంపిణీ చేసిన రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మారుతి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:
నంద్యాల సెవెన్ హిల్స్ హాస్పిటల్ మరియు కాత్యాయని మెడికల్స్ గ్రూప్ అధినేత ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా వైస్ చైర్మన్ మారుతి కుమార్ ఎండా వానలకు ట్రాఫిక్ లో పనిచేసే పోలీస్ సోదరులు ఇబ్బందులకు గురికాకుండా 60 మందికి ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల ఆర్యవైశ్య సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు భవనాసి మహేష్ బింగుమళ్ల శ్యాము పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మూడు రోజుల కిందట తన తల్లి మరణాంతరం ఆమె నేత్రములు దానం చేయడమే కాకుండా వెంటనే పోలీస్ సోదరుల సేవా కార్యక్రమంలో పాల్గొంటున్న మారుతి కుమార్ ను అందరూ అభినందించారు.

## ప్రజలకు మెరుగైన సర్వీసులు అందించండి.

**-సచివాలయ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 28:
సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సర్వీసులు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం నంద్యాల పట్టణం మునిసిపల్ పరిధిలోని రైతు నగర్ లో 22 వార్డు సచివాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. రెండు రోజుల్లో తాను మళ్ళీ వచ్చి పరిశీలిస్తానన్నారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలిస్తూ చేస్తున్న పనులపై ఆరా తీసారు. సచివాలయాల ద్వారా దరఖాస్తు చేస్తున్న ప్రతి ఒక్క సర్వీసును నిర్ణీత కాల పరిమితిలోగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యాలయంలోని కంప్యూటర్లు, బల్లలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.

## వికలాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబుదే.

**-ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28'
దేశంలో ఎక్కడా లేనివిధంగా, ప్రభుత్వ ఉద్యోగులులా ప్రతి నెల 1 వ తేదీననే ఇంటికి వచ్చి దివ్యాంగులకు నెలకు రూ. 6 వేలు పెన్షన్ అందుస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని, దివ్యాంగులకు తాను అండగా ఉంటానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయం నుంచి కాన్వాయితో బయటకు వెళ్ళుతుండగా రెండు కళ్లులేని దివ్యాంగుడు దళిత భీమన్న కుటుంబంతో ఎంపీ శబరికి దండం పెట్టాడు. వెంటనే ఎంపీ శబరి తన వాహనం దిగి రెండు కళ్లులేని దివ్యాంగుడితో మీ సమస్య ఏమిటని అడిగి తెలుసుకున్నారు. నంద్యాల మండలం చాబోలు గ్రామం దళిత కాలనీకి చెందిన భీమన్న అను నాకు రెండు కళ్ళు పోయాయాని, కుటుంబం పోసించుకునేందుకు ఉద్యోగం లేదా ఉపాధి చూపించాలని ఎంపీ శబరికి విన్నవించారు. టీడీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీలాంటి వాళ్లకు అండగా ఉండేందుకు నెలకు ఆరువేల రూపాయలు పెన్షన్ అందిస్తున్నారని చెప్పారు. మీ సమస్య జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొనివెళ్లి పరిష్కారం చూపుతానని ఎంపీ బైరెడ్డి శబరి దివ్యాంగుడు భీమన్నకు హామీ ఇచ్చారు. ఎక్కువ మంది ఉన్నా బిజీ బిజీగా పోతున్నా తాము దండం పెట్టగానే కారు ఆపి దిగి తన కష్టం విని పరిష్కారం చూపుతానని చెప్పిన ఎంపీ శబరికి రెండు కళ్లులేని భీమన్న ధన్యవాదములు చెప్పారు.

## గ్లోబల్ సమ్మెట్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి ఆహ్వానం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:
రాజస్థాన్ లోని మౌంట్ అబూ శాంతివనం ఈశ్వరీయ విశ్వవిద్యాలం ఆధ్వర్యంలో అక్టోబర్ 4 వ తేది నుంచి 7 వ తేది వరకు జరుగు 2024 గ్లోబల్ సమ్మెట్ లో పాల్గొనాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి బ్రహ్మకుమారీలు ఆహ్వానం అందించారు బుధవారం నంద్యాల బ్రహ్మకుమారీలు సావిత్రి, హరి ప్రియలు ఎంపీ కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బ్రహ్మ కుమారీలు సావిత్రి, హరిప్రియలు మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, వివిధ రంగాల ప్రముఖులు అక్టోబర్ 4 వ తేది నుంచి 7 వ తేది వరకు రాజస్థాన్ లోని మౌంట్ అబూ లో జరిగే గ్లోబల్ సమ్మెట్ కు హాజరు అవుతున్నారని, నంద్యాల ఎంపీ గా మీరు కూడా ఈ గ్లోబల్ సమ్మెట్ లో పాల్గొన్నాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి ఆహ్వానం కార్డు అందించి కోరారు. ఎంపీ శబరి కి బ్రహ్మకుమారీలు సావిత్రి, హరిప్రియ లు రాఖీ కట్టి, మెమోంట అందించి సత్కరించారు.

# ఉపాధి హామీ పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయండి.

**-క్లస్టర్ల వారీగా ఇచ్చిన లక్ష్యాలను మరో 15 రోజులలోపు పూర్తి చేయండి.**

**-నిర్లక్ష్యాన్ని విడనాడి మనసు పెట్టి పని చేయండి.**

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 28:
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనులను నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీవోలు, ఎపిడిలు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు.
బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఉపాధి హామీ పథకం కింద నిర్ధేశించిన లేబర్ బడ్జెట్, 100 రోజుల పనిదినాల కల్పన, హార్టికల్చర్, అవెన్యూ ప్లాంటేషన్ పనులు, సంస్థాగత ప్లాంటేషన్ పనులు, బ్లాక్ ప్లాంటేషన్ పనులు, ఫారం పాండ్స్, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ పనులు, పశుసంపద షెడ్లు, ట్రెంచ్ పనుల ప్రగతి లక్ష్యాలపై డ్వామా పిడి రామచంద్రారెడ్డితో కలసి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్లస్టర్ల వారీగా సమగ్రంగా సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనుల లక్ష్యాల ప్రగతిలో మన జిల్లా దిగువ స్థానంలో ఉందని చేపట్టిన పనులు నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవోలు, ఎపిడిలు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. ఆత్మకూరు, జూపాడుబంగ్లా, కొత్తపల్లి, మిడుతూరు, డోన్, ప్యాపిలి, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల, రుద్రవరం తదితర మండలాల లక్ష్యసాధనలో జీరో శాతంతో పేలవమైన పనితీరు కనిపిస్తోందన్నారు. పద్ధతి మార్చుకొని పనితీరు మెరుగుపరుచుకుని క్లస్టర్ల వారీగా ఇచ్చిన లక్ష్యాలను మరో 15 రోజులలోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లక్ష్యసాధనలో ప్రగతి కనపడేంతవరకు ప్రతిరోజు సమీక్షిస్తానన్నారు. వేతన దారులకు వంద రోజుల పనిదినాలు కల్పించడం, లేబర్ బడ్జెట్ ను మెరుగుపరచడం, నిర్దేశించిన పది అంశాల్లో వెనుకబడి జిల్లాను దిగువ స్థానంలో ఉంచడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు. నిర్లక్ష్యాన్ని విడనాడి పనితీరు మెరుగుపరుచుకుని మనసు పెట్టి అంకితభావంతో పనిచేస్తే ఖచ్చితమైన ఫలితాలు వస్తాయని కలెక్టర్ ఆదేశించారు. సెప్టెంబర్ రెండో వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రితో కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఉంటుందని... ఈ మేరకు క్షేత్రస్థాయి సిబ్బంది దృక్పధాన్ని మార్చుకొని మరో 15 రోజుల్లో అనుకున్న లక్ష్యాన్ని సాధించి రాష్ట్రంలో మెరుగైన ర్యాంకింగ్ తీసుకువచ్చి టాప్ 5లో ఉంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్లాంటేషన్ కు సంబంధించి ఫిట్టింగ్, ప్లాంటేషన్ ఏకకాలంలో జరగాలన్నారు. ప్రజలకు, రైతులకు ఉపయోగపడే పనులు చేస్తే ఆత్మ సంతృప్తి ఉంటుందని ఆమె తెలిపారు. ఉపాధి ఎపీడీలు ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తూ పనుల వేగవంతానికి కృషి చేయాలన్నారు. ఓడిఎఫ్ ప్లస్ సర్వే కూడా అన్ని జిల్లాలు పూర్తి చేశాయని... సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సర్వే పూర్తి చేయించి మెరుగైన స్థితికి తీసుకురావాలని ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు.

## విద్యుత్ అమరవీరుల త్యాగం వృధా కాదు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:
సిపిఎం పార్టీ విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ జరిగింది యొక్క సభకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి హాజరయ్యారు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు కార్యదర్శివర్గ సభ్యులు కె ఎం డి గౌస్ వెంకట లింగం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టి రమేష్ కుమార్ మాట్లాడుతూ.. ఆనాడు విద్యుత్ బిల్లులకు వ్యతిరేక పోరాటంలో నేటికీ ఆదర్శంగా నిలిచింది ఆనాడు టిడిపి ప్రభుత్వం ప్రజలపై భారాలను మోపుతూ విద్యుత్ ఛార్జీలు పెంచింది దానికి వ్యతిరేకంగా వేలాదిమంది ప్రజలు పోరాటంలో పాల్గొన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు విద్యుత్ ఛార్జీలు పెంచాలి అంటే ప్రభుత్వాలు కొంచెం ఆలోచించవలసిన అవసరం వస్తుంది కానీ గత ప్రభుత్వంలో విద్యుత్ చార్జిలా భారాలు ప్రజలపై




మోపుతూ స్మార్ట్ మీటర్లు తీసుకురావాలని చర్యలు తీసుకున్నది దానికి సిపిఎం వ్యతిరేక అనేక కార్యక్రమాలు చేపట్టింది గత ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రైవేట్ కంపెనీ శ్రీ శిరిడి సాయి కంపెనీతో ఒప్పందం కుదిరించుకొని వెళ్లాలని చూసింది అప్పుడు టిడిపి ప్రభుత్వం దాన్ని వ్యతిరేకించి నేడు అదే కంపెనీతో ఒప్పందం తొలగించుకొని ప్రజలపై భారాలను మోపాలని చూస్తుంది. ఈ సందర్భంగా టిడిపి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు మేం చెబుతున్నాం ప్రజలపై విద్యుత్ చార్జీలు పెంచి భారాలు మోపాలని చూస్తే గతంలో మీ ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగిన పోరాటం మళ్ళీ జరుగుతుందని దానిని గమనించాలని లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతి మీ ప్రభుత్వానికి పడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ, రమేష్ నాయక్, సాయి, అజ్జు, అజయ్ కుమార్, సాయి, ఆరు, సురేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## చింతల సుబ్బరాయుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:
మాటల రాయుడు ( చింతల సుబ్బరాయుడు ) లేరన్న నిజం నమ్మలేకపోతున్నానని, ఆయన లేనిలోటు టీడీపీకి, తనకు వ్యక్తిగతంగా చాలా నష్టమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
బుధవారం నంద్యాల బాలాజీ కాంప్లెక్స్ లో ఇటీవల మృతి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు చింతల సుబ్బరాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించి, ఆయన కుటుంబాన్ని ఎంపీ డా . బైరెడ్డి శబరి పరామర్శించారు.
ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బారాయుడు మృతి చాలా బాధేసిందని, ఎన్నికల ప్రచారంతో ముందు మాటల రాయుడు ( చింతల సుబ్బారాయుడు ) మాట్లాడిన తర్వాతే ఇతరులకు అవకాశం ఇచ్చేవారమణి, తను చెప్పదలచుకుంది, అనర్గలంగా, ముక్కుచూటిగా మాట్లాడే మనిషి చింతల సుబ్బారాయుడు అని ఆమె గుర్తు చేసుకున్నారు. టీడీపీ అధికారంలోకి రాబోతుందని, నంద్యాల ఎమ్మెల్యేగా తన స్నేహితులు ఎన్ ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ గా డా . బైరెడ్డి శబరి గెలుస్తున్నారని ఎన్నికల ప్రచారంలో ముందుండి ప్రచారం చేసి అధికారం వచ్చిన తర్వాత ఆయన లేకపోవడం చాలా బాధేస్తోందని, ఆయన కుటుంబానికి తాము అండగా ఉంటామని ఎంపీ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## నేత్ర దానం పై అవగాహణ అవసరం.

**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**

ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 28: నేత్రదానంపైన, అంధత్వం పై అవగాహణ నిర్వహించటం , ప్రజలకు పూర్తిస్థాయిలో నేత్రదానంపై అవగాహన కల్పించడంతోపాటు కంటి సమస్యలు రాకుండా చైతన్య పరచడమే లక్ష్యంగా కృషి చెయ్యాలన్నదే ముఖ్య ఉద్దేశమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. మరణానంతరం కళ్ళను దానం చేస్తే ఆ కళ్ళను చూపు లేని వారికి అమరుస్తె కొత్త జీవితాన్ని ఇవ్వొచ్చు .ఇప్పటికి ఆశించినంత స్థాయి లో చైతన్యం లేని కారణంగా నేత్రదానానికి ముందుకు రావడం లేదు. కావున ప్రజల్లో చైతన్యం తీసుకు రావడానికి సామాజికంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పిలుపునిచ్చారు.
మానవుని కళ్లు మరో జన్మ విషయంలో అదృష్టం చేసుకున్నాయనే చెప్పొచ్చు. మనిషి శరీరం మట్టిలో కలిసిపోయినా వేరొకరికి నేత్రదానం చేయడం ద్వారా



పి.మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త ,డోన్

మరో గొప్ప అనుభూతిని పొందవచ్చు. మన చుట్టూ సమాజంలో ఎంతో మంది అభాగ్యులు చూపునకు దూరమై మానసిక వేదనకు గురవుతున్నారు. చూపు లేకపోతే చిమ్మ చీకట్లు అలుముకున్నట్లే. కానీ నేత్రదానం చేయటం ద్వారా వారిలో ఈ లోటును భర్తీ చేస్తుందనడంలో సందేహం లేదు. అంధత్వంతో బాధపడే వారికి, అర్థాంతరంగా చూపుకోల్పోయిన అభాగ్యులకు చూపునిచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉన్నదని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.
భారతదేశంలో అనేక మంది ప్రజలు అంధత్వంతో బాధపడుతున్నారని ,వీరికి నేత్రదానం చేయడం ద్వారా ఉపశమనం కలిగించవచ్చునని వైద్యనిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.
కళ్ళు మరణం తరువాత మాత్రమే దానం చెయవచ్చు. మరణం తర్వాత కళ్ళు నమోదిత వైద్యుని ద్వారా మాత్రమే తొలగించాలి. నేత్రనిధి ఆస్పత్రి సిబ్బంది మరణించిన వారి ఇంటికి కళ్ళు తీసుకోవాడానికి వెళతారని వైద్యులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

**నేత్రదానం చెయ్యాలంటే కొన్ని జాగ్రత్తలు:-**

మరణించినవారి కంటి రెప్పలను మూసివేయండి. మరణించిన వ్యక్తి మీద నేరుగా ఏద్కెనా ఫ్యాను ఉంటే ఆపేయండి. కింద ఒక దిండును ఉంచి మరణించిన వారి తల పైకి లేపండి. సాధ్యమ్కెనంత త్వరగా సమీప నేత్రనిధిని సంప్రదించాలని వైద్యులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# ఇచ్చిన మాట నెరవేర్చుకున్న

## ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:
ఆళ్లగడ్డలో చాలావరకు బస్ సర్వీసులో తక్కువగా ఉన్నాయని ప్రజలు భూమా అఖిలప్రియ కి తెలియజేయగా వెంటనే స్పందించి ఆర్టీసీ డిపో ఉన్నతాధికారులతో మాట్లాడి నూతన సర్వీసులు ఆళ్లగడ్డ కు తెప్పించడం జరిగింది.



ఆళ్లగడ్డ ఆర్ టీసీ డిపో డెవలప్మెంట్ అయిందంటే అది ఎవరి వలనో ఆళ్లగడ్డ లో చిన్న పిల్లాడిని అడిగిన చెప్తారు.గతంలో శోభా నాగిరెడ్డి భూమా నాగిరెడ్డి ఉన్నపుడు నేను మినిస్టర్ గా ఉన్నపుడు మాత్రమే ఆర్టీసీ డిపో గురించి పట్టించుకోని రోడ్లు గాని వాటర్ ప్రాబ్లమ్ గాని అన్ని చేయడం జరుగుతుంది గత ప్రభుత్వంలో ఆర్టీసీ డిపోకు సంబంధించి ఏ ఒక్క సర్వీస్ కానీ డెవలప్మెంట్ కానీ చేశారా అని నేను అడుగుతున్నాను, వైసిపి ప్రభుత్వం లో ఐదు సంవత్సరాలు ఆర్టీసీ డ్రైవర్లను చాలా ఇబ్బందులకు గురి చేశారు అసలు కొత్త సర్వీస్ లేక పాత బస్సులు తీసుకెళ్లి ఎక్కడపడితే అక్కడ రిపేర్ తో ఆగిపోవడం చాలా చోట్ల జరిగాయి. ఈరోజు నేను ఆళ్లగడ్డ డిపోలో వెళుతుంటే ప్రతి ఒక్కరూ అమ్మ మీరు వేసిన రోడ్లే మీరు కట్టించిన బాత్రూంలే తప్ప ఎటువంటి డెవలప్మెంట్ చేయలేదు అమ్మ గత ప్రభుత్వంలో అంటూ చెప్తున్నారు. తెలుగు దేశ ప్రభుత్వం వచ్చిన తర్వాత నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆర్టీసీ డిఎం ను అధికారులను అందర్నీ పిలిపించుకొని మీటింగ్ పెట్టడం జరిగింది కొత్త సర్వీసులు కావాలని తెలియజేయగా మూడు బస్సులు రెండు విజయవాడకు ఒక బస్సు సర్వీస్ హైదరాబాద్ కు నూతనంగా ప్రారంభించడం జరిగింది ఇంకా త్వరలో హైదరాబాద్ కి ఉదయం బస్సు అలాగే పల్లెటూర్లకు స్పెషల్ స్కూల్ బస్సులు వేపిస్తానని హామీ ఇచ్చార.

ఆళ్లగడ్డ డిపో నుంచి చుట్టుపక్కల పల్లెలకు బస్సు సర్వీస్ లేకుంటే నా దృష్టికి తీసుకొని రావాలని ప్రతి ఒక ఊరికి బస్సు సర్వీస్ కల్పిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హామీ ఇచ్చారు. ఇప్పుడు కేవలం రెండు బాత్ రూమ్ లు మాత్రమే ఉన్నాయి అవి కూడా గతంలో మేము కట్టించినవే గత ఐదేళ్లు వైసిపి ప్రభుత్వం ఏం చేసింది. త్వరలోనే మేము ఆర్టీసీ డిపోలో బాత్రూంలు ఇంకా ఏమైనా అవసరం అయితే కచ్చితంగా డెవలప్మెంట్ చేసి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

# ఎపి, తెలంగాణాలలో మరిన్ని ఎఫ్ ఎమ్ రేడియో స్టేషన్లు

ఆంధ్ర ప్రగతి అమరావతి, ఆగష్టు 28:
దేశవ్యాప్తంగా 234 నగరాల్లో కొత్తగా ఎఫ్.ఎమ్ రేడియో సౌకర్యం కల్పించనుంది. అందులో భాగంగా.. తెలుగు రాష్ట్రాల్లో కూడా మరిన్ని ఎఫ్.ఎమ్ రేడియో కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే ముఖ్యమైన నగరాల్లో ఎఫ్. ఎమ్ రేడియో సౌకర్యం ఉండగా.. తాజాగా మరిన్ని నగరాలలో ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు విస్తరించనున్నాయి. అందులో ఏపీలో 22 పట్టణాల్లో, తెలంగాణలో 10 పట్టణాల్లో ఎఫ్. ఎమ్ రేడియో సౌకర్యం కల్పించనుంది.

**ఎపిలో కొత్తగా 68:**ఏపీలో 68 ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు ఏర్పాటు కానున్నాయి. అందులో.. కాకినాడలో 4 స్టేషన్లు, కర్నూల్?లో 4 స్టేషన్లు, ఆదోనిలో 3, అనంతపురం 3, భీమవరం 3, చిలకలూరిపేట 3, చీరాల 3, చిత్తూరు 3, కడప 3, ధర్మవరం 3, ఏలూరు 3, గుంతకల్ 3, హిందూపూర్ 3, మచిలీపట్నం 3, మదనపల్లె 3, నంద్యాల 3, నరసరావుపేట 3, ఒంగోలు 3, ప్రొద్దుటూరు 3, శ్రీకాకుళం 3, తాడిపత్రి 3, విజయనగరం 3.. ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు కొత్తగా ఏర్పాటు కానున్నాయి.

**తెలంగాణలో 31:** తెలంగాణలో కూడా 31 ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు కానున్నాయి. అందులో.. ఆదిలాబాద్ 3, కరీంనగర్ 3, ఖమ్మం 3, కొత్తగూడెం 3, మహబూబ్ నగర్ 3, మంచిర్యాల 3, నల్గొండ 3, నిజామాబాద్ 4, రామగుండం 3, సూర్యాపేటలో 3.. ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు కొత్తగా ఏర్పాటు కానున్నాయి.

# వైసిపికి మరో భారీ షాక్

## టిడిపిలో చేరనున్న మోపిదేవి రాజ్యసభకు రాజీనామాకు సైతం సిద్ధం

## చంద్రబాబుతో ఇప్పటికే మంతనాలు మోపిదేవి బాటలోనే మరో రాజ్యసభ ఎంపి

**అమరావతి,**ఆంధ్ర ప్రగతి **ఆగస్టు 28:**
లోక్‌సభ ఎన్నికల్లో, అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవి చూసిన వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలువురు నేతలు ఆ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. మొన్నటికి మొన్న ఏలూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ నూర్జహాన్ దంపతులు పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. తాజాగా మోపిదేవి వెంకట రమణ.. తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన బాటలోనే ఆ పార్టీకి చెందిన మరో రాజ్యసభ సభ్యుడు సైతం తన పదవిని అర్థాంతరంగా వదులుకునేందుకు సిద్ధమయ్యారని సమాచారం. పారిశ్రామిక వేత్తగా ఉన్న ఆ ఎంపీ సైతం తన సభ్యత్వానికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. గత ఆదివారం హైదరాబాద్‌లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడితో వైసీపీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణతోపాటు ఆ పారిశ్రామికవేత్త భేటీ అయినట్లు సమాచారం. వైసీపీ రాజ్యసభ సభ్యులు టీడీపీలో చేరడానికి చంద్రబాబు కేబినెట్‌లోని ఓ మంత్రి కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది. వైసిపి అగ్రనాయకత్వంతో సరిపడకనే తాను పార్టీ మారుతున్నట్టు మోపిదేవి వెంకట రమణ స్పష్టం చేశారు. అలాగే పార్టీలో తాజాగా నెలకొన్న పరిణామాలపై ఆయన తీవ్ర అసంతృప్తి తో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం రాజ్యసభ పదవికి మోపిదేవి వెంకటరమణ



రాజీనామా చేయనున్నారు. అందుకు సంబంధించిన లేఖను ఢిల్లీలో రాజ్యసభ ఛైర్మన్‌కు ఆయన స్వయంగా అందజేయనున్నారు. అనంతరం వైసీపీకి ఆయన రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పారిశ్రామికవేత్త అయిన రాజ్యసభ సభ్యుడు సైతం మోపిదేవితోపాటు రాజీనామా లేఖను సభ ఛైర్మన్‌కు అందజేయనున్నారని తెలుస్తుంది. పార్టీలోని కీలక నేతలు అనుకున్నవారంతా ఇలా ఒకొక్కరుగా పార్టీ వీడడం పార్టీతోపాటు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్‌కు సైతం బిగ్ షాక్ అనే ఓ చర్చ పార్టీ శ్రేణుల్లో అంతర్గతంగా సాగుతున్నట్లు తెలుస్తుంది. మోపిదేవి త్వరలోనే శ్రేణులతో సమావేశమై రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించనున్నారు. బాపట్ల జిల్లాకు కీలక నేతగా ఉంటూ వస్తున్న మోపిదేవి వెంకటరమణ ఇప్పుడు రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. అనుచురలతో సమావేశం అనంతరం, చంద్రబాబు అపాయింట్‌మెంట్ ఇచ్చిన తేదీని మీడియాకు చెప్పనున్నారు. అక్రమాస్తుల కేసులో జగన్‌తోపాటు జైలుకు వెళ్లి వచ్చిన మోపిదేవి వెంకటరమణ రాజీనామా చేయడం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల రాజకీయాలను షేక్ చేస్తోంది. వైసీపీ పేరుకో బీసీల పార్టీ అంటు జపం చేస్తోందని కానీ అక్కడ ఆ పరిస్థితి లేదని మోపిదేవి అంటున్నారు. మరోవైపు టీడీపీలోకి వచ్చేస్తే ఎలాంటి ప్రయార్టీ ఉంటుందనే డిస్కషన్ కూడా జరిగినట్టు చెబుతున్నారు. మంత్రివర్గంలో చోటు ఇవ్వాలని మోపిదేవి అడిగితే... ఒకే జిల్లా నుంచి ఇద్దరికి మంత్రి పదవులు ఇబ్బంది అవుతుందని చెప్పినట్టు తెలుస్తోంది. ఇప్పటికే అనగాని సత్యప్రసాద్ మంత్రిగా ఉన్నారు. ఇప్పుడు అదే జిల్లా నుంచి మోపిదేవికి మంత్రి పదవి ఇవ్వడం కుదరదని చెప్పినట్టు సమాచారం. అయితే రాజ్యసభను రెన్యువల్ చేసేందుకు మాత్రం అంగీకరించిందనే టాక్ నడుస్తోంది. కాంగ్రెస్‌లో కీలక నేతగా ఎదిగిన మోపిదేవి వెంకటరమణ జగన్‌తోపాటు జైలుకు వెళ్లి వచ్చారు. అనంతరం వైసీపీలో చేరి అక్కడ కూడా తన పట్టు నిలుపుకున్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికై మంత్రిగా కూడా పని చేశారు. తర్వాత మారిన రాజకీయ పరిణామాలతో ఆయనను పార్టీ రాజ్యసభకు పంపించింది.

# శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి :ముస్లిం జేఏసీ




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 28:
బీసీ.ఈ కింద శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ కు వినతి పత్రం అందించడం జరిగిందని నంద్యాల నియోజకవర్గ ముస్లిం జేఏసీ కన్వీనర్ గన్ని అబ్దుల్ కరీం కో కన్వీనర్ షేక్ మహబూబ్ బాషా పేర్కొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు ఇప్పటికే రెవిన్యూ శాఖ ద్వారా బీసీ.ఈ కింద కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నారు కానీ అందులో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు విద్య అభ్యసించే విద్యార్థులకు ఉద్యోగాల వెళ్లే వారు ఏవైనా ప్రభుత్వ పథకాలు అందుకునే మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని తెలిపారు.
టీడీపీ-జనసేన-బీజేపీ- కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో బీసీలకు శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అందులో భాగంగా బీసీ. ఈ కింద ముస్లింలకు కూడా శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం జేఏసీ కార్యవర్గ సభ్యులు షేక్ ఇద్రిస్ రెహేమాన్. జుబేర్ పుణ సుహైల్ రానా ముల్లా ఖాజా. సర్దార్ పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం కరెంట్ చార్జీ ల రూపం లో ప్రజల రక్తం పీల్చారు.

## -విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి కీలక ప్రకటన.

ఆంధ్ర ప్రగతి బాపట్ల జిల్లా ఆగస్టు 28:
ఏపీలో విద్యుత్ చార్జీలు పెరగబోవని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటించారు.
జగన్ ప్రభుత్వ హయాంలో డిస్కంల అప్పులు తీర్చడానికి మళ్ళీ అప్పులు చేశారని మండిపడ్డారు.
కరెంటు బిల్లులు పెంచి ప్రజల రక్తం తాగారని విమర్శించారు.
నాడు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్లలో ఒక్కసారి కూడా కరెంట్ బిల్లులను పెంచలేదని కానీ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఐదేళ్ల కాలంలో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారన్నారు.వైసీపీ హయాంలో అప్పులు 79 శాతం పెరిగాయన్నారు. అప్పులు తెస్తే తప్ప డిస్కంలు నడవలేని స్థితికి తెచ్చారన్నారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన సబ్సిడీలు, ఇతర మొత్తాలు కలిపి ఇప్పటికి రూ.34,954 కోట్లను బకాయిలుగా ఉన్నాయి. డిస్కంల అప్పులు కట్టడానికి మళ్లీ మళ్లీ అప్పులు చేశారని చేసి ఘోరమైన తప్పిదానికి పాల్పడ్డారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. విభజన సమయంలో ఏపీ చాలా ఇబ్బందులు ఎదుర్కొందని.. సవాళ్లు మనకు కొత్తేమీ కాదని గొట్టి పాటి రవికుమార్ ధీమా వ్యక్తం చేశారు. విద్యుత్ వ్యవస్థను పటిష్ఠం చేయడంలో చంద్రబాబు నాయుడు కు మంచి ట్రాక్ రికార్డ్ ఉందని గుర్తు చేశారు. సీఎం ఇప్పుడు విద్యుత్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని.. అప్పులను తగ్గించి, డిస్కంలను గాడిలో పెట్టేలా చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రేటింగ్ ల్లో ఏ ప్లస్ కోసం తాము ఆరాటపడబోమనికానీ పనికి తగ్గ ఫలితాలు రానున్న రోజుల్లో ప్రజలు చూస్తారని భరోసా ఇచ్చారు. ఎట్టిపరిస్థితిల్లో కూడా ప్రజల మీద అధిక భారం వేసే ప్రసక్తి లేదని గొట్టిపాటి హామీ ఇచ్చారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.!

## - వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్.

## -సీజనల్ వ్యాధులపై మంత్రి ఉన్నతాధికారులతో సమీక్షించారు.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 28:
వ్యాధుల పటిష్ట నియంత్రణకు సంబంధిత శాఖలు చేపట్టాల్సిన చర్యలను సూచించడానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు.సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా వ్యాధుల పటిష్ట నియంత్రణకు అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. జ్వరాల నియంత్రణపై పర్యవేక్షించేందుకు నిపుణుల కమిటీని మంత్రి సత్యకుమార్ ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధులపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. డెంగ్యూ, చికున్ గున్యా, మలేరియాతో రాష్ట్రంలో ఎవరూ చనిపోకూడదని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు వారానికి ఒకసారి జ్వరాలు, సీజనల్ వ్యాధులపై సమీక్షించాలని మంత్రి సత్యకుమార్? ఆదేశించారు.

జ్వరాల నియంత్రణపై పర్యవేక్షించేందుకు నిపుణుల కమిటీని మంత్రి సత్యకుమార్ ఏర్పాటు చేశారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్



సి.హరికిరణ్ ఛైర్మన్‌గా వ్యవహరించే కమిటీలో పంచాయతీరాజ్, పురపాలక శాఖల కమిషనర్లు, ఐటీడీఏ పాడేరు పీవో, మైక్రోబయాలజిస్ట్, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ నిపుణుడు, మరో ఇద్దరు వైద్య నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీకి ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. కేసులను గుర్తించడం, రిఫర్ చెయ్యడం, చికిత్స అందించడం, తరచూ విజిట్ చేయడం వంటి పనులను నిపుణుల కమిటీ చేపడుతుందని మంత్రి తెలిపారు. పారిశుద్ధ్యం, ఫాగింగ్ వంటి విషయాల్లో స్థానిక నేతల సాయాన్ని తీసుకోవాలని మంత్రి సూచించారు. విష జ్వరాలు, సీజనల్ వ్యాధులపై సమర్థవంతమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.
వ్యాధులు ప్రబలిన వెంటనే అప్రమత్తంగా ఉండాలని, విష జ్వరాలను కట్టడి చేయాలని మంత్రి సత్యకుమార్? సూచించారు. కేసులు వచ్చిన వెంటనే కలెక్టర్ల దృష్టికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తీసుకెళ్లాలన్నారు. అన్ని సబ్ సెంటర్లు, పీహెచ్సీలు, యూపీహెచ్సీల పరిధిలో ప్రబలిన జ్వరాల్ని ప్రతిరోజూ రిపోర్టు అందించాలన్నారు. ప్రస్తుత అనుభవాల్ని దృష్టిలో ఉంచుకుని వచ్చే ఏడాదికి మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# వైసీపీకి షాక్..

## ఎమ్మెల్సీ పోతుల సునీత రాజీనామా.!

ఆంధ్ర ప్రగతి అమరావతి, ఆగష్టు 28: అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీకి గత రెండు రోజులుగా షాక్‌ల మీద షాక్‌లు ఇస్తున్నారు ఆ పార్టీ సీనియర్ నేతలు. ఏళ్లుగా ఆ పార్టీని అంటిపెట్టుకున్న నేతలు సైతం ఇప్పుడు ఆ పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నారు.సిద్ధమవడం ఏంటి.. ఆల్రెడీ కొందరు ముఖ్య నేతలు పార్టీ వీడగా.. మరికొందరు పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇవాళ ఉదయాన్నే ఎంపీ మోపిదేవి వెంకటరమణ ఊహించని రీతిలో తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో పాటు.. పార్టీకి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఘటన ఇలా ఉండగానే.. మరో కీలక పరిణామం వైసీపీ భారీగా కుదిపేసింది.
వైసీసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత సంచలన ప్రకటన చేశారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాదు.. ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు వైసీపీ అధినేత జగన్‌కు సునీత ఓ లేఖ రాశారు. గతంలో టీడీపీలోంచి వైసీపీలో చేరిన సునీత.. ఇప్పుడు వైసీపీని వీడేందుకు సిద్ధమయ్యారు. ఏపీలో వైసీపీకి భవిష్యత్ లేదనే నిర్ణయానికి వచ్చే ఆ పార్టీ నేతలు ఇలా వరుసగా జంప్ అవుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.